దిన పత్రిక
తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!
శుక్రవారం , 27 - 3 -2026

## పారిశుధ్యం & అభివృద్ధి: పారిశుధ్య నిర్వహణ పక్కాగా ఉండాలి




**తొలి సమయం, మహబూబాబాద్ మర్చి 26:**
జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పోపారిశుధ్యం & అభివృద్ధి: పారిశుధ్య నిర్వహణ పక్కాగా ఉండాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో అన్నారు. గురువారం డోర్నకల్ మునిసిపాలిటీ కేంద్రంలో నిర్వహించిన బడ్జెట్ సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వార్డుల వారీగా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని, క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆదేశించారు.బడ్జెట్ అంచనాలకు అనుగుణంగా ఆదాయాన్ని పెంచుకోవాలని, నిధుల వినియోగంలో పారదర్శకత పాటించాలని సూచించారు.వార్షిక బడ్జెట్ ప్రతిపాదనలపై సమీక్షించి, అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపారు.సోలార్, ఎలక్ట్రికల్ కుక్కర్లు, ఇండక్షన్ స్టౌల లభ్యత మరియు ధరలపై వివరాలు సేకరించాలని అధికారులను ఆదేశించారు.మున్సిపల్ ఎన్నికలు ఉంటే, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎస్పీతో కలిసి సూచించారు. ఈ సమావేశంలో డోర్నకల్ మునిసిపల్ కమిషనర్ నిరంజన్, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు

## స్పోర్ట్స్ స్కూల్ నందు ప్రవేశాల కొరకు జిల్లా స్థాయి ఎంపికలు

### జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి డా. ఓలేటి జ్యోతి

**తొలి సమయం మహబూబాబాద్, మార్చి.26:**



జిల్లా స్థాయి స్పోర్ట్స్ స్కూల్ సెలెక్షన్స్ 2026-27 తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాలనుసారం, జిల్లా కలెక్టర్ అనుమతి తో 2026-27 సంవత్సరానికి గాను 4వ తరగతి బాల, బాలికలకు స్పోర్ట్స్ స్కూల్ నందు ప్రవేశం కొరకు జిల్లా స్థాయి ఎంపికలు నిర్వహించబడునని జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి డా. ఓలేటి జ్యోతి నేడు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిధిలోని 18 మండలాల మండల స్థాయిలో సెలెక్ట్ అయిన బాల, బాలికలకు మార్చి 31వ తేదీన ఉదయం 8.00 గంటల కి స్టేడియం నందు జిల్లాఎంపిక పోటీలు జరుగునని అన్నారు. బాల బాలికలకు ఎత్తు, బరువు, 800 మీటర్ల పరుగు, 6 10 మీటర్ల షటిల్ రన్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్, మెడిసిన్ బాల్ త్రో, వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ వంటి తొమ్మిది రకముల పోటీలు నిర్వహించబడునని తెలిపారు. ఇందులో అర్హత సాధించిన బాలికలు 10 మంది, బాలురు 10 మందిని ఎంపిక చేసి రాష్ట్రస్థాయిలో జరిగే ఎంపికలకు పంపించడం జరుగుతుందన్నారు.కావున జిల్లాస్థాయి ఎంపికలకు హాజరగు బాల, బాలికలు తమ వెంట జనన ధ్రువీకరణ పత్రము, కుల ధ్రువీకరణ పత్రం, వయస్సు మరియు స్టడీ ధ్రువీకరణ పత్రము, ప్రోగ్రెస్ రిపోర్ట్, ఆధార్ కార్డు మరియు 5 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు (ఒరిజినల్ మరియు రెండు సెట్ల జిరాక్స్ కాపీలు) వెంట తీసుకుని రావాలని తెలి పారు.గమనిక: మండల స్థాయిలో గెలుపొందిన బాల, బాలికలు జిల్లా స్థాయి సెలెక్షన్స్ కు హాజరుకాగలరు. మరిన్ని వివరాలకు సెల్. 9440630681 ను సంప్రదించాలని సూచించారు.

## డిగ్రీ పాసైన గిరిజన అభ్యర్థులకు కేంద్ర రాష్ట్ర ఉద్యోగాల ఎంపిక కై ఫౌండేషన్ శిక్షణ తరగతులు

**తొలి సమయం మహబూబాబాద్ మార్చి 26 :**
ఐ.టి.డి.ఎ, ఏటూరునాగారం ఆధ్వర్యంలో పూర్వ వరంగల్ జిల్లా పరిధిలోని డిగ్రీ పాసైన గిరిజన అభ్యర్థులను ఎంపిక చేసి ఆసక్తి కలిగిన అభ్యర్థులకు కేంద్ర మరియు రాష్ట్ర స్థాయి ప్రభుత్వ ఉద్యోగాల ఎంపికకై గ్రూప్స్, పోలీస్, బ్యాంకింగ్, రైల్వేస్, యస్.యస్.సి మరియు ఇతర ఉద్యోగాలు సాధించేందుకు అవసరమైన ఫౌండేషన్ శిక్షణ తరగతులను నిర్వహించడం జరుగుతుందని ఐ.టి.డి.ఎ., ఏటూరునాగారం ప్రాజెక్టు అధికారి నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి శిక్షణ ఇచ్చుటకు అనుభవం కలిగిన శిక్షణ సంస్థల నుండి ప్రతిపాదనలు ఆహ్వానించడమైనదని శిక్షణ సంస్థలకు ఉండవలసిన అర్హతలు కనీసం ఐదు సంవత్సరాలు పైన తెలిపిన కోర్సులలో శిక్షణ ఇచ్చిన అనుభవం కలిగి ఉండాలని, గత శిక్షణలో మంచి ఫలితాలు సాధించి ఉండాలని రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసిన అనుభవం కలిగి ఉండాలన్నారు. గిరిజన సంక్షేమ శాఖతో కలిసి పని చేసిన అనుభవం కలిగి ఉండాలి. టి.డబ్ల్యు. స్టడీ సర్కిల్ (పి.ఇ.టి.సి) హన్మకొండ నందు శిక్షణ ఇచ్చుటకు ఆసక్తి కలిగి ఉండాలన్నారు. కావున పైన తెలుపబడిన అర్హతలు కలిగి ఉండి స్టడీ సర్కిల్ లో గిరిజన అభ్యర్థులకు శిక్షణ ఇచ్చుటకు ఆసక్తి గల శిక్షణ సంస్థలు, తమ ప్రతిపాదనలు (కొటేషన్స్) తేది: 31-03-2026 సాయంత్రం 5.00 గం వరకు టి.డబ్ల్యు. స్టడీ సర్కిల్ (పి.ఇ.టి.సి), హన్మకొండ నందు సమర్పించవలసినదిగా తెలిపారు.

## లోక్ అదాలత్‌తో వివాదాలకు శాంతియుత పరిష్కారం: ఎస్సై రాజ్ కుమార్



**తొలి సమయం కొత్తగూడ 26 మార్చి 2026**
సంవత్సరాల తరబడి కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయం, డబ్బు, మనశ్శాంతి కోల్పోతున్న వారికి ఈ నెల 28న నిర్వహించనున్న లోక్ అదాలత్ ఒక సువర్ణావకాశమని కొత్తగూడ ఎస్సై రాజ్‌కుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వివాదాలను రాజీతో పరిష్కరించుకొని కొత్త జీవితం ప్రారంభించడానికి ఈ వేదిక ఉపకరిస్తుందని ఆయన పేర్కొన్నారు.“ఎన్నో మాటలు, భారీ ఖర్చులు చేసిన తర్వాత కూడా మిగిలేది బాధ మాత్రమే. గొడవలు మనిషిని వెనక్కి లాగుతాయి. కానీ రాజీ పడటం ద్వారా మనశ్శాంతి లభించి, జీవితాన్ని ప్రశాంతంగా ముందుకు తీసుకెళ్లవచ్చు. పంతాలకు పోకుండా ఒక అడుగు ముందుకు వేస్తే, సమస్యల పరిష్కారానికి చట్టం మీతోనే ఉంటుంది,” అని ఎస్సై రాజ్‌కుమార్ తెలిపారు.కోర్టుల చుట్టూ తిరుగుతూ వృథా అవుతున్న సమయాన్ని కుటుంబ సభ్యులతో గడపాలని, పిల్లల భవిష్యత్తుపై దృష్టి సారించాలని ఆయన సూచించారు. వివాదాలకు ముగింపు పలికి, పరస్పర అవగాహనతో జీవితం కొనసాగించేందుకు లోక్ అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కేసులకు సంబంధించిన ఏవైనా సందేహాలు ఉంటే ధైర్యంగా వచ్చి పోలీసులను సంప్రదించాలని, అవసరమైన మార్గదర్శకత్వం అందిస్తామని కొత్తగూడ పోలీసులు తెలిపారు. 28న జరిగే లోక్ అదాలత్‌ను ఒక శాంతి పండుగలా భావించి అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు

# ఆడపిల్లకు అన్యాయం...అడిగితే అక్రమ కేసులా...



**తొలి సమయం, వనపర్తి మార్చ్ 26**
వనపర్తి జిల్లా కేంద్రంలోని టౌన్ పోలీస్ స్టేషన్ లో అక్రమ కేసు లో అరెస్టు చేసినాయకులను కలిసి ధైర్యాన్ని చెప్పిన మాజీ మంత్రివర్యులు శ్రీ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి. బాలికపై జరిగిన



అత్యాచారాన్ని ప్రశ్నించడానికి వెళ్లిన నాయకులు నందిమల్ల అశోక్, చీర్ల చందర్, మెకానిక్ శ్రీనులతో పాటు మరో ఆరుగురిని అక్రమంగా అరెస్ట్ చేసిన నేపథ్యంలో వనపర్తి పట్టణ పోలీస్ స్టేషన్లో వారిని కలిసి ధైర్యాన్ని చెప్పిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఆడపిల్లపై అత్యాచారం చేసిన నిందితున్ని యాజమాన్యాన్ని కాపాడాలని కాంగ్రెస్ సర్కారు చేసిన భారీ కుట్రలో బాగంగా నాయకులను అరెస్ట్ చేశారని వారిని బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వపరంగా బాధిత బాలికకు, కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి, వాకిటి శ్రీధర్, పట్టణ పార్టీ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్, ప్రేమ్ నాథ్ రెడ్డి, లక్ష్మీనారాయణ, ఉంగ్లం తిరుమల్ మున్సిపల్ కౌన్సిలర్సు మురళి సాగర్ శ్రీకర్ గౌడ్ చింటూ సమద్ స్టార్ రహీం, కే మాణిక్యం, సయ్యద్ జమీల్, ధర్మ నాయక్, డేగ మహేశ్వర్ రెడ్డి, నారాయణ నాయక్, హేమంత్ ముదిరాజ్, జోహార్ హుస్సేన్, సూర్యవంశం గిరి, యుగంధర్ రెడ్డి, చిట్యాల రాము, సునీల్ వాల్మీకి, ముద్దు సార్, అలీమ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీది మైనార్టీల పట్ల మోహబత్ దుకాణం



**తొలి సమయం, వనపర్తి మార్చ్ 26**
రేవంత్ రెడ్డి గారిది మైనార్టీల పట్ల ద్వేషపూరిత దుకాణం పోలీస్ అధికారులు ప్రభుత్వ ఉద్యోగులా....కాంగ్రెస్ ఏజెంట్ల బాధిత మైనార్టీ విద్యార్థికి న్యాయం చేయాలి. కుటుంబాన్ని ఆదుకోవాలి. అక్షర స్కూల్ యాజమా న్యంపై మరియు నిందితునిపై చర్యలు తీసుకోవాలి. హెచ్. వై.సి.సల్మన్ రాష్ట్ర బి.ఆర్.ఎస్ నాయకులు. రాష్ట్ర బి.ఆర్.ఎస్ నాయకులు సల్మాన్ బి.ఆర్.ఎస్ నాయకుల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా సల్మాన్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి మైనార్టీల ఓట్లు దండుకుని ముఖ్యమంత్రి అయిన తర్వాత మైనారిటీలపై దాడులు జరిగిన నిమ్మకు నీరెత్తినట్లు ఉండడాని ఖండించారు మైనార్టీ విద్యార్థినిపై లైంగిక దాడి చేసిన నిందితున్ని యాజమాన్యాన్నిపై బెయిలు రాకుండా చేసి 90రోజులలో ఛార్జ్ షీట్ వేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమంచేపడతామని హెచ్చరించారు. పోలీస్ అధికారులు పక్షపాతం వీడి సమన్యాయం చేయాలి.గట్టు యాదవ్ జిల్లా అధ్యక్షులు. ప్రశాంతమైన వాతావరణంలో ఉన్న వనపర్తిలో ఎం.ఎల్. ఎ కలుషితం చేస్తున్నారని ఆరోపించారు. బాధితులపై చర్యలు తీసుకోవాలని కోరడానికి వెళ్లిన మా నాయకులపై అక్రమ కేసులు పెట్టడం దారుణమని ఇది పోలీసుల పక్షపాత ధోరణి మరియు అధికార పార్టీ తొత్తులుగా వ్యవహరించడం ధారణమని దుయ్యబట్టారు. కాంగ్రెస్ మద్దతుదారునిగా ఉన్న స్కూల్ కరస్పాండెంట్ ను కాపాడడానికి ఏం. ఎల్.ఏ కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతున్నాడని విమర్శించారు.పత్రికా సమావేశంలో నందిమల్ల. అశోక్,మెకానిక్ శ్రీను,జోహెబ్ హుస్సేన్, చిట్యాల రాము, సమద్, ఇమ్రాన్, మంద రాము, అస్లాం, అరీఫ్, ఫజల్, మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

## భవిష్యత్తు ఉద్యమ దిశపై రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం

### - మంచిర్యాల్‌లో గర్జించనున్న ఆదివాసీ స్వరాలు

**తొలి సమయం కొత్తగూడ 26 మార్చి 2026**
జోడెన్ ఘాట్‌లో నిర్వహించిన రాష్ట్ర మహాసభలకు సంవత్సరం పూర్తైన సందర్భంగా, అక్కడ ఎన్నికైన రాష్ట్ర కమిటీ ఏడాది పనితీరును సమీక్షిస్తూ, రాబోయే రోజుల్లో ఆదివాసీ హక్కుల సాధన కోసం చేపట్టాల్సిన ఉద్యమ కార్యాచరణపై దిశానిర్దేశం చేసేందుకు ఆదివాసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తుడుం దెబ్బ రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి అగబోయిన రవి తెలిపారు.ఈ సమావేశం 05-04-2026, ఆదివారం న మంచిర్యాల్ పట్టణంలోని మార్క్స్ భవన్ (బస్టాండ్ వెనుక) వేదికగా జరగనుందని, రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై ఉద్యమ భవిష్యత్తు దిశపై సవివరంగా చర్చించనున్నారని ఆయన పేర్కొన్నారు.ఆదివాసీ విద్యార్థి సంఘం (), ఆదివాసీ రైతు సంఘం, ఆదివాసీ మహిళా సంఘం, ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్ నాయకులు, సభ్యులు



ఈ సమావేశంలో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్ర కమిటీ ఏడాది కాలంలో ప్రజా సమస్యలపై చేపట్టిన చర్యలు, ఇంకా చేయాల్సిన కార్యక్రమాలపై సమగ్ర సమీక్ష జరిపి, భవిష్యత్తులో మరింత శక్తివంతమైన ఉద్యమానికి కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.జోడెన్ ఘాట్ పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తూ, ఈ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని అగబోయిన రవి పిలుపునిచ్చారు.

## పెద్దమ్మ గుడి నిర్మాణమునకు విరాళం అందించిన శాలివాహన సంఘం(కుమ్మరి) అధ్యక్షులు బొడ్డుపల్లి నరేష్

**తొలి సమయం శ్రీరంగాపూర్ మార్చి 26**
శ్రీరంగాపూర్ మండల్ వెంకటాపూర్ గ్రామంలో గురువారం రోజున పెద్దమ్మ గుడి నిర్మాణం కొరకు వెంకటాపూర్ గ్రామ శాలివాహన సంఘం అధ్యక్షులు బొడ్డుపల్లి నరేష్ దైవభక్తితోవిరాళంఅందించడం జరిగింది. గ్రామంలో అన్ని కులస్తులు తన వంతు ఆర్థిక సాయం అందించారు .కాబట్టి బొడ్డుపల్లి నరేష్ పెద్దమ్మ గుడి నిర్మాణం కొరకు గుడి పై భాగంలో నాలుగు మూలల్లో సింహంగుర్తులుచెక్కించడానికి 20వేల రూపాయలు గ్రామ పెద్దలకు దేవాలయ మేనేజ్మెంట్ సభ్యులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సూరగౌని ఎల్ల గౌడ్, గ్రామ ఉపసర్పంచ్ సామేలు, గారు గ్రామపంచాయతీ వార్డు మెంబర్ గుర్రం గడ్డ ఆంజనేయులు, మాజీ సర్పంచ్ కృష్ణయ్య, మాజీ సర్పంచ్ వరలక్ష్మి శ్రీనివాసులు , మాజీ సింగిల్ విండో డైరెక్టర్ శ్రీనివాస్ గౌడ్ గారు, ఈ.కురుమయ్య గారు, కుమ్మరి నాగన్న గారు, మండల



రిపోర్టర్ (జర్నలిస్ట్) మెంటపల్లి శంకర్ నాయుడు, బొడ్డుపల్లి చెనరాయుడు (జర్నలిస్ట్) తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ స్కూల్‌లో 5వ తరగతి ప్రవేశాలకు ఎంపికలు

### ట్రైబల్ వెల్ఫేర్ ఉప సంచాలకులు దేశీరాం ప్రకటన

**తొలి సమయం కొత్తగూడ 26 మార్చి 2026**



గిరిజన మోడల్ స్పోర్ట్స్ స్కూల్, కొత్తగూడలో 5వ తరగతి ప్రవేశాల కోసం గిరిజన (ఎస్టీ) బాలుర ఎంపికలను నిర్వహించనున్నట్లు ట్రైబల్ వెల్ఫేర్ ఉప సంచాలకులు దేశీరాం తెలిపారు. మొత్తం 40 సీట్లను బ్యాటరీ టెస్ట్ ఆధారంగా భర్తీ చేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ ఎంపికలు ఈనెల 28, 29, 30 తేదీలలో ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రాతిపదికన, కొత్తగూడ మండలంలోని గిరిజన మోడల్ స్పోర్ట్స్ పాఠశాలలో నిర్వహించబడతాయని తెలిపారు.ప్రస్తుతం ఉమ్మడి వరంగల్ జిల్లాలో 4వ తరగతి చదువుతున్న గిరిజన (ఎస్టీ) బాలురందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. క్రీడలపై ఆసక్తి కలిగిన విద్యార్థులకు ఇది మంచి అవకాశం కావడంతో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలను ఎంపికలకు హాజరు పరచాలని సూచించారు.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి దంపతులకు తీవ్ర గాయాలు

**తొలి సమయం కొత్తగూడ 26 మార్చి 2026**



కొత్తగూడ మండలం గాదె వాగు సమీపంలో గురువారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కొత్తగూడ వైపు ప్రయాణిస్తున్న రమేష్ శైలజదంపతులువెళ్తున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడింది. ఎదురుగా వస్తున్న టిప్పర్ వాహనం సరైన సైడ్ ఇవ్వకపోవడం వల్ల ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలి పారు.( ప్రమాదంలో దంపతులు తీవ్రంగా గాయపడగా అటుగా వస్తున్న ప్రయాణికులు 108 అంబులెన్స్ కు సమా చారం ఇవ్వగా సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది వెంటనే ఘటనాస్థలికి చేరుకుని క్షతగాత్రులను ప్రథమ చికిత్స అందించి అనంతరం మెరుగైన చికిత్స కోసం నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటనతో స్థానికంగా ఆందోళన నెలకొంది. ఈ ప్రాంతంలో వాహనదారులు జాగ్రత్తగా నడపాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు.

## క్రమబద్ధీకరణ పట్టాలు ఇవ్వాలి: ఎమ్మెల్యే కోరం కనకయ్య



**తొలి సమయం, ఇల్లందు;మార్చి, 26.**
ఇల్లందు పట్టణంలోని సింగరేణి స్థలాల్లో నివాసం ఉంటున్న వారికి ఇండ్ల క్రమబద్ధీకరణ చేపట్టాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య కోరారు, అసెంబ్లీలో గురువారం ఆయన మాట్లాడుతూ ఇల్లందు లోని సర్వే నంబర్ 537, 604 ల లోని భూములను ప్రభుత్వం జీవో నెంబర్ 76 ద్వారా క్రమబద్ధీకరణ చేపట్టాలని కోరారు. క్రమబద్ధీకరణ చేసి పట్టాలను ఇవ్వాలని కోరారు. ఏళ్లుగా నివాసం ఉంటున్న వారికి పట్టాలు ఇవ్వాలన్నారు.

## చిన్నారులకు పౌష్టిక ఆహారం అత్యవసరం



**తొలి సమయం, ఇల్లందు;మార్చి, 26**
చిన్నారులు, బాలింతలు ఆరోగ్యంగా ఉండాలంటే అంగన్వాడి కేంద్రాల్లో అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కౌన్సిలర్ ఉలింగ విజయలక్ష్మి సూచించారు. 16వ వార్డు పరిధిలోని అర్జున్ బస్తీ అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారుల శారీరక, మానసిక ఎదుగుదలకు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవడం అవసరం అని పేర్కొన్నారు.

## ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రవి నాయక్



**తొలి సమయం, ఇల్లందు;మార్చి, 26.**
ఇల్లందు కోర్టులో బార్ అసోసియేషన్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. అధ్యక్ష పదవి మినహా మిగిలిన అన్ని పదవులు ఏకగ్రీవం కాగా, ప్రధాన పదవికి జరిగిన పోటీలో భూక్య రవికుమార్ నాయక్ విజయం సాధించారు. రవికుమార్ నాయక్ 29 ఓట్లు సాధించగా, ప్రత్యర్థి కీర్తి కార్తిక్ కు 19 ఓట్లు వచ్చాయి. 10 ఓట్ల మెజార్టీతో రవి కుమార్ నాయక్ ఎన్నికైనట్లు సహాయ ఎన్నికల అధికారి దంతాల ఆనంద్ అధికారికంగా ప్రకటించారు.

## పారిశుధ్య పనులపై ఫోకస్10వ వార్డు కౌన్సిలర్ మెరుగు కార్తీక్



**తొలి సమయం, ఇల్లందు;మార్చి, 26.**
ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో పారిశుధ్య పనులపై కౌన్సిలర్ మెరుగు కార్తీక్ ప్రత్యేక దృష్టి సారించారు .వార్డులో ఉన్న చెత్తాచెదారాన్ని, సైడ్ కాలువలను దగ్గర ఉండి సిబ్బందితో క్లీన్ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులలో ఉన్న ప్రతి సమస్యను దశలవారీగా పరిష్కరిస్తానని వార్డు ప్రజలకు హామీ ఇచ్చారు.